# తెలంగాణ రాష్ట్రంలో కామ్రేడ్స్ చంద్ర పుల్లారెడ్డి, రామనర్సయ్యల వర్ధంతి సభలు






కామ్రేడ్ చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభలో ప్రసంగిస్తున్న కా॥ ప్రసాదన్న; కా॥రామనర్సయ్య వర్ధంతి సభలో ప్రసంగిస్తున్న కా॥ జి.విజయకుమార్

**వరంగల్** జిల్లా నర్సంపేటలో సిపిఐ(ఎం-ఎల్) పార్టీ జిల్లా నాయకులు కా॥ ఈర్లపైడి అధ్యక్షతన కా॥ రామనర్సయ్య 44వ వర్ధంతిసభ 6-11-2020న జరిగింది. సిపిఐ(ఎం-ఎల్) కేంద్ర కమిటి సభ్యులు కా॥ గుర్రం విజయకుమార్ మాట్లాడుతూ విప్లవోద్యమ నాయకుడు కా॥ రామనర్సయ్యకు విప్లవ జోహార్లర్పించారు. భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడి ప్రాణాలర్పించిన అమరవీరులందరికీ నివాళులర్పించారు.

9-11-20న ములుగులో సిపిఐ(ఎం-ఎల్) తెలంగాణా రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో కా॥ చంద్ర పుల్లారెడ్డి 35వ వర్ధంతిసభ కా॥ స్వామి అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగింది. సిపిఐ(ఎం-ఎల్) తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి కా॥ ప్రసాదన్న, ఏఐఎఫ్‌టియు(న్యూ) తెలంగాణా రాష్ట్ర అధ్యక్షుడు కా॥ మోడెం మల్లేష్, తెలంగాణా రాష్ట్ర రైతుకూలీ సంఘం ప్రధాన కార్యదర్శి కా॥ కిమిడి ఉప్పలయ్య తదితరులు ఈ సభలో మాట్లాడుతూ కా॥ చంద్ర పుల్లారెడ్డికి, అమరులందరికీ జోహార్లర్పించారు. భారత విప్లవోద్యమ నాయకుడిగా కా॥ చంద్ర పుల్లారెడ్డి నిర్వహించిన విశిష్ట పాత్రను, ప్రస్తుత కర్తవ్యాలను వక్తలు వివరించారు. అరుణోదయ కళాకారులు అమరులను స్మరిస్తూ విప్లవ గీతాలాలపించారు.

వరంగల్ జిల్లాలో అమరవీరుల సంస్మరణలో భాగంగా దుగ్గొండి మండలం - తిమ్మంపేట, వెంకటాపురం, దేవరపల్లి గ్రామాలలో ప్రదర్శనలు నిర్వహించి గ్రామాల సెంటర్లలో పార్టీ జెండాలను ఎగురవేశారు. ఈ కార్యక్రమాలలో భూమా అశోక్, మోడెం శ్రీలతలు పాల్గొని ప్రసంగించారు.

నర్సంపేట మండలం నర్సింగపురం, భోజ్యానాయక్ తండాలలో అమరులను స్మరిస్తూ ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు కా॥ ఈర్ల పైడి మాట్లాడుతూ అమరులు చేసిన పోరాటాలను, వారి త్యాగాలను గుర్తుచేశారు.

నల్లబెల్లి మండలం గొల్లపల్లి గ్రామ కూడలిలో పార్టీ జిల్లా నాయకులు కా॥ మోడెం మల్లేశం ఎర్రజెండాను ఆవిష్కరించారు.

ఖానాపురం మండలం బండమీది మామిడి తండా, మాన్యంబోతులగడ్డ గ్రామాలలో అమరులు కన్న కలలను నిజం చేయాలని, విప్లవోద్యమ నిర్మాణానికి పూనిక వహించాలని పార్టీ జిల్లా నాయకులు ఈరెల్లి రాంచందర్ పిలుపునిచ్చారు.

చెన్నారావుపేట మండలం - ఉప్పరపల్లి, కోనాపురం గ్రామాలలో ఎర్రజెండాలను ఎగురవేసి అమరులకు జోహార్లర్పించారు.

ఖిలా వరంగల్‌లో సిపిఐ(ఎం-ఎల్), సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ, సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ - మూడు విప్లవ పార్టీల ఆధ్వర్యంలో అమర వీరుల సంస్మరణసభ జరిగింది. సిపిఐ(ఎం-ఎల్) నాయకులు కా॥ బి. ఐలయ్య, ఆర్. కృష్ణ, న్యూడెమోక్రసీ నాయకులు బండి కోటేశ్వరరావు, ఆరెల్లి కృష్ణ, బాలరాజులు పాల్గొని ప్రసంగించారు.

జి.ఆర్. పేట దుంపళ్ళగూడెంలో కా॥ రామనర్సయ్య, కా॥ అంతిరెడ్డి స్థూపాల వద్ద ఎర్రజెండాలు ఆవిష్కరించి అమరులకు జోహార్లర్పించారు.

వరంగల్ నగర సిపిఐ(ఎం-ఎల్) ఆధ్వర్యంలో 7-11-20న అమరవీరుల సంస్మరణసభ ఎమ్‌సిపిఐ(యు) ఆఫీసు ఆవరణలో జరిగింది. కామ్రేడ్స్ ప్రసాదన్న, మల్లేశం, శ్రీను, ఐలయ్య, వసంత, ఇందిర తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

8-11-20న కా॥ రాజమణి అధ్యక్షతన గోదావరిఖనిలో అమరవీరుల సంస్మరణసభ సందర్భంగా ఎర్రజెండా ఆవిష్కరించిన అనంతరం వక్తలు అమరుల త్యాగాలను గుర్తుచేశారు. అదేరోజు నిర్మల్ జిల్లా భాజాపురంలో జరిగిన అమరుల సంస్మరణసభలో కా॥ రాజేశ్ పాల్గొని ప్రసంగించారు.

9-11-2020న నిజామాబాద్‌జిల్లా కేంద్రంలోని శ్రామికనగర్‌లో కా॥ మారుతి అధ్యక్షతన అమరుల సంస్మరణసభ జరిగింది. కా॥ జి. నర్సయ్య, మల్లన్న, దుర్గయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

7-11-2020న ఆలేరు బి.సి. కాలనీలో కా॥ బాబన్న అధ్యక్షతన అమరుల సంస్మరణ సభ నిర్వహించారు. 8-11-2020న పసునూరులో నిర్వహించిన కా॥ దుబ్బాక సంజీవరెడ్డి సంస్మరణ సభలో కా॥ కిమిడి ఉప్పలయ్య అమరులకు జోహార్లర్పించారు.

నల్గొండజిల్లా కేంద్రం జూనియర్ లెక్చరర్స్ భవనంలో 7-11-20న అమరుల సంస్మరణసభ జరిగింది. కా॥ అనిల్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పిడియస్‌యు(ఎస్), పివైఎల్ రాష్ట్ర నాయకులు పాల్గొని విప్లవోద్యమాలలో విద్యార్థి యువజనుల కర్తవ్యాలను గూర్చి మాట్లాడారు.

కరీంనగర్‌జిల్లా బావుపేట ఏఐఎఫ్‌టియు(న్యూ) కార్యాలయంలో కా॥ బామండ్ల రవీందర్ అధ్యక్షతన జరిగిన అమరుల సభలో ఏఐఎఫ్‌టియు(న్యూ) నాయకులు కా॥ వల్లాల కిషోర్, దశరథ, శ్యామ్ తదితరులు మాట్లాడుతూ విప్లవోద్యమ కర్తవ్యాలను ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరాల్ని నొక్కి చెప్పారు.

స్ఫూర్తిదాయకంగా నవంబర్ నెలలో తెలంగాణా రాష్ట్ర వ్యాపితంగా అమరుల వర్ధంతి సభలు జరిగాయి.

★ ★ ★